www.prajaprerana.co.in
RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ

సంపుటి : 01 సంచిక : 87 ప్రకాశం బుధవారం 26 -08 -2026 ప్రకాశం నుంచి ప్రచురణ పబ్లిసర్ :కుందురు శ్రీనివాసరెడ్డి పేజిలు: 4 వెల : 2/-

olume : 01 Issue : 87 PRAKASAM 26 -08-2026 Publisher : KUNDURU SRINIVASA REDDY Pages :4 Rs : 2/-

# ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయం వైఎస్ .జగన్..

- స్థానిక ఎన్నికల్లో ప్రతి స్థానంలో బలమైన అభ్యర్థులను బరిలో దించాలి..
- ఏకగ్రీవాలకు తావిస్తే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిత్వం ఉండదు..
- అభ్యర్థుల ఎంపిక నుంచి నాయకుల పనితీరు వరకు పూర్తి నివేదికలు తీసుకుంటా..
- కార్యకర్తలకు అండగా నిలిస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో వారు పార్టీకి బలంగా నిలుస్తారు..
- రాబోయే 60-70 రోజులు స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయి దృష్టి: వైఎస్ జగన్మోహన్ రెడ్డి..







**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

తాడేపల్లి,,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో పార్టీ అభ్యర్థులు పోటీ చేసేలా చూడాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులకు స్పష్టం చేశారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు ఆస్కారం ఇవ్వొద్దని తేల్చి చెప్పారు. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే దాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ నియోజకవర్గ కో--ఆర్డినేటర్‌కు పార్టీ అభ్యర్థిత్వం ఉండదని హెచ్చరించారు. ఈ అంశాన్ని ఎన్నికల అనంతరం నాయకుల పనితీరు అంచనాలో కీలకంగా పరిగణిస్తామని తెలిపారు.మంగళవారం తాడేపల్లిలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమైన జగన్ స్థానిక ఎన్నికలపై విస్తృతంగా దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచే ఎన్నికలని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని, అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని సూచించారు. ఏకగ్రీవాలకు చోటు లేదు వైఎస్. జగన్,,స్థానిక ఎన్నికల్లో ఏ ఒక్క స్థానాన్నీ పోటీ లేకుండా వదిలిపెట్టకూడదని జగన్ స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ముందుగానే అభ్యర్థులను గుర్తించి, వారిని ఎన్నికలకు సిద్ధం చేయాలని సూచించారు. పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లోనే కాకుండా పోటీ కష్టంగా ఉన్న ప్రాంతాల్లోనూ సమర్థులైన అభ్యర్థులను నిలబెట్టేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.ఏకగ్రీవాలు జరిగితే దానిని సాధారణ పరిణామంగా పరిగణించబోమని, సంబంధిత నియోజకవర్గ నాయకత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరం ఏ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అభ్యర్థులను నిలబెట్టారు, ఎక్కడ పోటీకి దూరంగా ఉన్నారు అనే వివరాలతో నివేదికలు తెప్పించుకుంటానని చెప్పారు. అభ్యర్థులను బరిలో నిలపడం మాత్రమే కాకుండా వారికి నాయకత్వం ఎంత బలంగా అండగా నిలిచిందన్న అంశాన్ని కూడా పరిశీలిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థుల పనితీరుపైనా ప్రత్యేక దృష్టి అన్నా జగన్మోహన్ రెడ్డి..స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ నాయకులు ఎంతవరకు పనిచేశారన్నది కూడా పరిశీలిస్తామని జగన్ చెప్పారు. అభ్యర్థులకు ప్రచారం, సమన్వయం, కార్యకర్తల సహకారం, అవసరమైన చోట న్యాయపరమైన సహాయం వంటి అంశాల్లో నాయకత్వం ఎంతవరకు అండగా నిలిచిందనే వివరాలను సేకరిస్తామని తెలిపారు.కార్యకర్తల ఎన్నికల్లో నాయకులు గట్టిగా నిలబడితేనే భవిష్యత్ సాధారణ ఎన్నికల్లో కార్యకర్తలు కూడా పార్టీ కోసం అంతే గట్టిగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి కార్యకర్తకు నాయకత్వం తన వెంటే ఉందన్న భరోసా కల్పించాలని సూచించారు.బలమైన అభ్యర్థులే లక్ష్యం వైఎస్. జగన్,,స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనను దృష్టిలో ఉంచుకుని బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని జగన్ సూచించారు. ప్రధాన పదవికి బలమైన అభ్యర్థి ఉంటే అతని చుట్టూ మిగిలిన ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, వార్డు అభ్యర్థులకు కూడా బలం లభిస్తుందని చెప్పారు.ప్రజల్లో అందుబాటులో ఉండే నాయకులు, గ్రామంలో వ్యక్తిగత బలం ఉన్నవారు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లగలిగినవారిని గుర్తించి పోటీకి సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ప్రతి ఓటూ కీలకమే వైఎస్. జగన్,,స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం కీలకమని జగన్ పేర్కొన్నారు. స్వల్ప ఓట్ల తేడాతో గెలుపోటములు నిర్ణయమయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఓటును విలువైనదిగా పరిగణించాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో వ్యక్తిగత భావోద్వేగాలు, పట్టింపులు, విభేదాలు, అహంకారాలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని చెప్పారు. పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యంగా నాయకులు పనిచేయాలని, అవసరమైన చోట వ్యక్తిగత అభిప్రాయాలను పక్కన పెట్టాలని సూచించారు.గ్రామాల్లో ఇంటింటి ప్రచారం,,పార్టీ గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని జగన్ సూచించారు. వైఎస్సార్‌సీపీ పాలనకు, కూటమి పాలనకు మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని చెప్పారు.పార్టీ కార్యక్రమాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబానికి చేరేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి అవసరమైన సమాచారం, ప్రచార సామగ్రిని పార్టీ అందిస్తుందని చెప్పారు. గ్రామస్థాయిలో ప్రచారం నిర్దిష్ట తేదీలు, కార్యాచరణ ప్రకారం జరగాలని సూచించారు.14--15 లక్షల గుర్తింపు కార్డులు,,పార్టీ కార్యకర్తల కోసం దాదాపు 14 నుంచి 15 లక్షల గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని జగన్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, అనుబంధ విభాగాల కార్యకర్తల వరకు వాటిని పంపిణీ చేయాలని సూచించారు.జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయుల్లో సమావేశాలు నిర్వహించి గుర్తింపు కార్డులతో పాటు ఇంటింటి ప్రచార సామగ్రిని కార్యకర్తలకు అందించాలని చెప్పారు. గుర్తింపు కార్డుల్లో క్యూఆర్ సంకేతం ఉంటుందని, దాని ద్వారా కార్యకర్తలు తమ ఫోన్లలో అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు.సెప్టెంబరు 5, 6, 7 తేదీల్లో ఏదో ఒకరోజు జిల్లా స్థాయి సమావేశాలు, 8, 9, 10, 11 తేదీల్లో ఏదో ఒకరోజు నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మండల, వార్డు, డివిజన్ స్థాయి సమావేశాలను సెప్టెంబరు 12 నుంచి 22 వరకు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.న్యాయ, ప్రచార విభాగాలను బలోపేతం చేయాలి,,ప్రతి నియోజకవర్గంలో న్యాయ, ప్రచార విభాగాలను వెంటనే బలోపేతం చేయాలని జగన్ ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేయకుండా అడ్డుకునేందుకు ఒత్తిళ్లు, దౌర్జన్యాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు పార్టీ అండగా నిలవాలని సూచించారు.నియోజకవర్గ స్థాయిలో సమర్థులైన న్యాయవాదులను ఒక వేదికపైకి తీసుకొచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లోని న్యాయ విభాగాలు పరస్పరం అనుసంధానమై పనిచేయాలని సూచించారు. అవసరమైన కేసులను ఉన్నత న్యాయస్థానం వరకు తీసుకెళ్లేందుకు సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు.సామాజిక మాధ్యమాలకు ప్రాధాన్యం,,ప్రతి నియోజకవర్గంలో సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగన్ సూచించారు. ఇప్పటికే చురుగ్గా ఉన్న కార్యకర్తలను గుర్తించడంతో పాటు, మరింత మందిని క్రియాశీలం చేయాలని చెప్పారు.సామాజిక మాధ్యమ ఖాతాలను ఎలా ప్రారంభించాలి, ఎలా నిర్వహించాలి, పార్టీ సమాచారాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పార్టీకి సంబంధించిన సమాచారాన్ని కేడర్‌కు నిరంతరం అందించాలని, సామాజిక మాధ్యమ వేదికలను సమర్థంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.నాయకులకు హెచ్చరిక చేసిన జగన్మోహన్ రెడ్డి,,నియోజకవర్గాల్లో న్యాయ, ప్రచార, సామాజిక మాధ్యమ విభాగాలపై చురుగ్గా పనిచేయని నాయకులు ఇప్పటికైనా తమ పనితీరును మార్చుకోవాలని జగన్ సూచించారు. నాయకులు కార్యకలాపాలను తమ నియంత్రణలోకి తీసుకోకపోతే నష్టపోయేది కార్యకర్తలేనని అన్నారు.ప్రతి కుటుంబానికి పార్టీ సందేశం చేరేలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని చెప్పారు.60--70 రోజుల పాటు స్థానిక ఎన్నికలపైనే దృష్టి,,రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని జగన్ దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ పరిస్థితిని సమీక్షించి, బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.స్థానిక ఎన్నికల్లో సరైన శ్రద్ధ, సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో పనిచేస్తే పార్టీ విజయాన్ని సాధించగలదన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. గతంలోనూ స్థానిక ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని జగన్ నాయకులకు సూచించిన విషయం తెలిసిందే.అధికారుల వివరాలను నమోదు చేయాలి,,పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ సూచించారు. కార్యకర్తలను వేధించే, చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు.భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకునే అవసరం ఉంటే అందుకు సంబంధించిన వివరాలు ఉపయోగపడేలా నమోదు చేయాలని సూచించారు. పోలీసు వ్యవస్థలో నిష్పాక్షికత కోసం పార్టీ నాయకులు కృషి చేయాలని అన్నారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి కార్యకర్తకు నాయకత్వం అండగా నిలవాలని, ప్రతి స్థానంలో పార్టీ అభ్యర్థి ఉండేలా చూడాలని జగన్ స్పష్టం చేశారు. ఏకగ్రీవాలకు తావివ్వకుండా, బలమైన అభ్యర్థులను బరిలో దించి, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలాన్ని చాటుకోవచ్చని నాయకులకు దిశానిర్దేశం చేశారు.5







www.prajaprerana.co.in RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి..





కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది..● బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలి..

ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పాలన, ● కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలి..

●సెప్టెంబరు 5 నుంచి 22 వరకు సంస్థాగత సమావేశాలు.. 23 నుంచి ఇంటింటి ప్రచారం..●

పార్టీ ముఖ్య నేతల సమావేశంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ దిశానిర్దేశం..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు తప్పదని, వైఎస్సార్‌సీపీ విజయం సాధించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. స్థానిక ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు ఉన్నప్పటికీ, ఎన్నికలు జరుగుతాయనే ఉద్దేశంతో పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధం కావాలని సూచించారు.తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని ఎలా సిద్ధం చేయాలి, అభ్యర్థుల ఎంపిక ఎలా ఉండాలి, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం ఎలా అన్న అంశాలపై ఆయన విస్తృతంగా దిశానిర్దేశం చేశారు.ఎన్నికలు జరుగుతాయో లేదో తెలియకపోయినా.. సిద్ధంగా ఉండాలి,,స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో పార్టీ కూడా వాటిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని వైఎస్ జగన్ సూచించారు. అయితే ఓటర్ల జాబితాకు సంబంధించి 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న అంశం, మరోవైపు ఆ ఓట్లను కలిపి జాబితా రూపొందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని ఆయన ప్రస్తావించారు. ఇది చట్టపరమైన సమస్యలకు దారితీసే అంశమని తెలిపారు.పట్టణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు 34 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రయత్నించిన సమయంలో న్యాయస్థానాలు వాటిని కొట్టివేశాయని, తెలంగాణ లోనూ ఇదే పరిస్థితి ఎదురైందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ పరిణామాలను చూస్తే స్థానిక ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయని, అయినా ఎన్నికలు జరుగుతాయనే భావనతో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రెండున్నరేళ్లలో గ్రామస్థాయి వరకు పార్టీ నిర్మాణం,,2024 మార్చి 16న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత దాదాపు 30 నెలలుగా వైఎస్సార్‌సీపీ ప్రతిపక్షంలో ఉందని వైఎస్ జగన్ తెలిపారు. ఈ కాలంలో గ్రామస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయగలిగామని, తొలిసారిగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకున్నామని చెప్పారు.మరోవైపు కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య తేడాను ప్రతి ఇంట్లో ప్రజలు చర్చించుకుంటున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలే వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో మరింత బలం చేకూరుస్తున్నాయని చెప్పారు.ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేశాం,,వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని 99 శాతం హామీలను అమలు చేసిందని వైఎస్ జగన్ తెలిపారు. పూర్తి పారదర్శకతతో పాలన సాగించా మని, ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో పాటు స్వచ్ఛంద సేవకుల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల గడప వద్దకు తీసుకెళ్లామని వివరించారు.ప్రభుత్వ పథకాల అమలులో అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. శాసనసభ, బడ్జెట్ సమావేశాల సమయంలోనే పథకాల అమలు తేదీలను ప్రకటించి, నిర్ణయించిన ప్రకారం ప్రజలకు ప్రయోజ నాలు అందించామని తెలిపారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు,,ప్రభుత్వ పాఠశాలల్లో నాడు--నేడు కార్యక్రమం ద్వారా మౌలిక వసతులను పూర్తిగా మార్చామని వైఎస్ జగన్ తెలిపారు. ఆరో తరగతి నుంచి డిజిటల్ బోర్డులు, ఎనిమిదో తరగతి విద్యార్థులకు పలకలు, మూడో తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, విద్యార్థులకు బైజూస్ విద్యా కంటెంట్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని చెప్పారు.విద్య, వైద్యం, మహిళా సాధికారత, వ్యవసాయం, సుపరిపాలన రంగాల్లో గతంలో ఎన్నడూ లేని మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు.వైద్య రంగంలోనూ అనేక మార్పులు,,గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు గ్రామ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో 3,300కు పైగా వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టామని చెప్పారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిపుణుల కొరత గతంలో 60 శాతం వరకు ఉండగా, తమ ప్రభుత్వ హయాంలో దానిని కేవలం 4 శాతానికి తగ్గించామని తెలిపారు. వైద్య సిబ్బంది నియామకాల



ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీలను భర్తీ చేశామని చెప్పారు.రైతులకు అండగా నిలిచిన వ్యవస్థ,,వ్యవసాయ రంగంలోనూ అనేక సంస్కరణలు చేపట్టామని వైఎస్ జగన్ వివరించారు. ప్రతి ఎకరాకు ఈ--క్రాప్ నమోదు, ఉచిత పంటల బీమా, ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు వంటి చర్యల ద్వారా రైతులకు అండగా నిలిచామని తెలిపారు.ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపట్టామని, ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా పంటల ధరలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించామని చెప్పారు. మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యంతో పంటల కొనుగోలులో పోటీ పెంచి రైతులకు ప్రయో జనం కల్పించామని తెలిపారు. ఐదేళ్లలో రూ.7,800 కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని వివరించారు.భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి,,తమ ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలు, నాలుగు ఓడరే వులు, 10 మత్స్యకార రేవుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నా మని వైఎస్ జగన్ తెలిపారు. కర్నూలు, విశాఖపట్నంలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు.శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతంలో మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించామని, రూ.600 కోట్లతో మంచినీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. డయాలసిస్ కేంద్రాలు, మూత్రపిండాల పరిశోధనా కేంద్రం, ఆస్పత్రి ఏర్పాటు వంటి శాశ్వత చర్యలు చేపట్టామని వెల్లడించారు.తమ ఐదేళ్ల పాలనకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వైఎస్ జగన్ విమర్శించారు. ఎన్నికలకు ముందు తాము ఇచ్చిన దానికంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామని హామీలు ఇచ్చారని, ప్రతి ఇంటికి ప్రయోజనాల వివరాలతో పత్రాలు పంపి నమ్మించారని తెలిపారు.మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగులకు నెలకు రూ.3,000, 50 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.4,000 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. తాము చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75 వేలు అందించామని తెలిపారు. కూటమి నేతలు తమ కంటే మూడింతలు ఎక్కువగా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.ఒకవైపు ప్రభుత్వ పథకాల వైఫల్యాలు కనిపిస్తుండగా, మరోవైపు అరాచక పరిస్థితులు నెలకొన్నాయని వైఎస్ జగన్ ఆరోపించారు. రెడ్‌బుక్ పేరుతో వేధింపులు, అక్రమ కేసులు, అరెస్టులు జరుగుతున్నాయని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్యశ్రీ వ్యవస్థ బలహీనపడ్డాయని, విద్యా, వైద్య రంగాలు దెబ్బతిన్నాయని అన్నారు. మహిళలకు అందుతున్న సున్నా వడ్డీ రుణాలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యం తగ్గించిందని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు, బెదిరింపులతో భయపెట్టే పరిస్థితి ఉందని విమర్శించారు.స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే కూటమికి ఓటమి తప్పదు,,ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని వైఎస్ జగన్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ఘోర పరాజయం చవిచూడటం ఖాయమని అన్నారు.ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో అధికార పక్షం దౌర్జన్యాలకు పాల్పడిన తీరును పార్టీ శ్రేణులు గమనించాయని తెలిపారు. కార్పొరేషన్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఉపఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.కార్యకర్తలకు నాయకత్వంపై నమ్మకం కల్పించాలి,,అధికార పక్షం ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడతామనే నమ్మకాన్ని నాయ కులు కల్పించాలని వైఎస్ జగన్ సూచించారు. “మా నాయకుడు మాతో ఉన్నాడు” అనే విశ్వాసం కార్యకర్తల్లో కలగాలని, ఆ నమ్మకంతోనే వారు ఎన్నికల్లో పార్టీకి అండగా నిలుస్తారని తెలిపారు.స్థానిక ఎన్నికలు కార్యకర్తల కోసం నిలబడాల్సిన ఎన్నికలని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తల పక్షాన నాయకత్వం గట్టిగా నిలబడాలని సూచించారు.బలమైన అభ్యర్థులు రంగంలో ఉండాలి,,స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని వైఎస్ జగన్ ఆదేశించారు. బలమైన అభ్యర్థి పోటీలో ఉంటే, అతను తన స్థానంతో పాటు ఇతర స్థానాలపైనా దృష్టి పెట్టగలడని, పార్టీ అభ్యర్థులకు బలం చేకూర్చగలడని తెలిపారు.. నియోజకవర్గం లోని ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వ్యవహారాలను పర్యవేక్షించేలా అభ్యర్థుల ఎంపిక ఉండాలని సూచించారు.

## ఇంద్రసేనారెడ్డిని పరామర్శించిన కేపీ నాగార్జునరెడ్డి..





**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, మార్కాపురం, తూర్పువీధి నందు, ఇటీవల కాలములో కామెర్ల బారిన పడి ఆరోగ్య పరిస్థితి దెబ్బతినడంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన, నూనె ఇంద్రసేనారెడ్డిని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కుందురు నాగార్జునరెడ్డి పరామర్శించారు. చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఇంద్రసేనారెడ్డిని మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి నాగార్జునరెడ్డి పరామర్శించడం జరిగింది. ఇంద్రసేనారెడ్డి ఆరోగ్య పరిస్థితిని కేపీ నాగార్జునరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉంది, వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకుంటున్నారా, చికిత్సకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని సాధారణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.అనారోగ్య సమయంలో ధైర్యంగా ఉండాలని, వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులు నాగార్జునరెడ్డి పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కేపీ నాగార్జునరెడ్డి భేటీ..

ప్రకాశం జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చ..

స్థానిక ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం..



**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితి, నియోజకవర్గాల వారీగా రాజకీయ పరిణామాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు తెలిసింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం వంటి అంశాలపై నేతలతో జగన్‌మోహన్‌రెడ్డి చర్చించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ నాయకులకు సూచించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున బలంగా పోరాడాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రజా మద్దతును మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సమావేశంలో కేపీ నాగార్జునరెడ్డితో పాటు ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా స్పందించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ



# జూనియర్ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరించాలి..

స్టైపెండ్ సవరణపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి..

రెండు వారాలుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం..

ప్రభుత్వ వైద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారంటూ వైఎస్ జగన్ ధ్వజం..




**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని 19 ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన దాదాపు 9 వేల మంది ఇంటర్న్‌లు, పీజీలు, సూపర్ స్పెషాలిటీ, సీనియర్ రెసిడెంట్ వైద్యులు రెండు వారాలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నిబంధనల ప్రకారం జనవరి 1 నుంచి అమలు కావాల్సిన స్టైపెండ్ సవరణను ఎందుకు నిలిపివేశారని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు.ప్రాణాలు కాపాడే జూనియర్ డాక్టర్లను రోడ్డెక్కించి, పేద రోగుల ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మా హయాంలో 42.4 శాతం పెంపు,,జూనియర్ డాక్టర్లకు జీవో నంబర్ 287 నిర్దేశించిన 15 శాతం కంటే అధికంగా తమ ప్రభుత్వ హయాంలో 42.4 శాతం స్టైపెండ్ పెంచామని జగన్ తెలిపారు. సూపర్ స్పెషాలిటీ కోర్సులను అభ్యసిస్తున్న వారిని సీనియర్ రెసిడెంట్లుగా పరిగణించి, వారి విజ్ఞప్తులను కూడా పరిగణనలోకి తీసుకుని నిర్దేశించిన దానికంటే అధికంగా పెంపు ఇచ్చామని చెప్పారు. మొత్తంగా వారికి 77 శాతం వరకు స్టైపెండ్ పెంచినట్లు వెల్లడించారు.ఆయుష్ విభాగానికి చెందిన జూనియర్ డాక్టర్లకు కూడా అల్లోపతి జూనియర్ డాక్టర్ల తరహాలోనే స్టైపెండ్ పెంచామని తెలిపారు. పెరిగిన ధరలు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని 15 శాతం కంటే మెరుగైన పెంపు ఇవ్వాలని జూనియర్ డాక్టర్లు కోరుతుంటే, ప్రభుత్వం కేవలం 3 నుంచి 5 శాతం మాత్రమే పెంచుతామని చెప్పడం అన్యాయమని విమర్శించారు.అత్యవసర వైద్య సేవలకు అంతరాయం,,ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో వైద్యసేవలు అందించడంలో జూనియర్ డాక్టర్ల పాత్ర కీలకమని జగన్ పేర్కొన్నారు. వారి ఆందోళన కారణంగా అత్యవసర వైద్యసేవలపై ప్రభావం పడుతోందన్నారు. ముఖ్యంగా అత్యవసర విభాగం, ఐసీయూ, ప్రసూతి గదుల వంటి కీలక విభాగాల్లో సేవలకు అంతరాయం ఏర్పడటంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జూనియర్ డాక్టర్ల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరే ప్రస్తుత పరిస్థితికి కారణమని విమర్శించారు. వెంటనే వారిని చర్చలకు పిలిచి, సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఆరోగ్యశ్రీ బకాయిలపై విమర్శలు,,ఆరోగ్యశ్రీ పథకం కింద నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఇప్పటికే పలు ఆసుపత్రులు సేవలు అందించేందుకు వెనుకంజ వేస్తున్నాయని జగన్ ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కింద రూ.3 వేల కోట్లకుపైగా బకాయిలు పెట్టారని విమర్శించారు.దీంతో పేదలకు అందాల్సిన వైద్యసేవలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.తమ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకొచ్చామని జగన్ తెలిపారు. వాటిలో ఐదింటిని పూర్తిచేసి తరగతులు ప్రారంభించామని, మరో కళాశాలను కూడా తరగతులకు సిద్ధం చేసి మొత్తంగా ఆరు వైద్య కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సిన ప్రభుత్వం వాటిని విక్రయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.వైద్యరంగంలో సిబ్బందిని తగ్గిస్తున్నారు,,ప్రభుత్వ బోధనాసుపత్రులు, ఇతర ఆసుపత్రుల్లో చేపట్టాల్సిన మిగిలిన నాడు--నేడు పనులను నిలిపివేశారని జగన్ విమర్శించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఔషధ తయారీ ప్రమాణాలకు అనుగుణంగా మందుల సరఫరా లేక ప్రభుత్వ ఆసుపత్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు.ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చే విధానాన్ని కూడా పక్కన పెట్టారని, తమ ప్రభుత్వ హయాంలో వైద్యరంగంలో నియమించిన 50 వేల మంది సిబ్బందిని క్రమంగా తగ్గిస్తున్నారని విమర్శించారు. దీంతో ప్రభుత్వ వైద్యసేవలపై మరింత భారం పడుతోందన్నారు.కుటుంబ వైద్య విధానానికి గండి,,కుటుంబ వైద్య విధానాన్ని దెబ్బతీశారని, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్యులను తొలగించారని జగన్ ఆరోపించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ప్రజలకు వారి నివాస ప్రాంతాలకు చేరువలోనే వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన వ్యవస్థను బలహీనపరుస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అహంకార ధోరణిని వీడి జూనియర్ డాక్టర్ల ప్రతినిధులను వెంటనే చర్చలకు పిలవాలని జగన్ డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, తగిన స్థాయిలో స్టైపెండ్ పెంచాలని కోరారు. సమ్మె విరమించేలా చర్యలు తీసుకుని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు కొనసాగించేలా చూడాలని స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా పనిచేద్దాం..

ప్రతి పంచాయతీలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి..

గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కేపీ నాగార్జునరెడ్డి పిలుపు..




**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి పంచాయతీ నుంచి పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థికి నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో అండగా నిలిచి, ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలు గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని చాటుకునే కీలకమైన సందర్భమని అన్నారు. పంచాయతీ పరిధిలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థి ఎవరైనా, వ్యక్తిగత అభిప్రాయాలు, విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తించి క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని, వాటిపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేలా కార్యకర్తలు వ్యవహరించాలని కోరారు.కేపీ నాగార్జునరెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ, స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను విజయపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయాల కంటే పార్టీ విజయమే ముఖ్యమని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. మన అభ్యర్థి బలం.. మన ఐక్యత..మన నాయకత్వం.. మన నమ్మకం.. మన లక్ష్యం.. ప్రజల విజయం..ఈ నినాదంతో గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని అన్నారు.గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# 151 నుంచి 11కు పడిపోయింది..

మరి ఒంటరిగా పోటీ చేసే ధైర్యం ఉందా?మీకు..

2019లో ఒంటరిగా వైఎస్సార్‌సీపీకి 151 సీట్లు..

అదే ఎన్నికల్లో టీడీపీకి దక్కింది 23 స్థానాలే..

మూడు పార్టీల కూటమి విజయాన్ని ఒంటరి పార్టీ విజయంతో పోల్చడమెంతవరకు సమంజసం?..

గెలుపైనా.. ఓటమిపైనా ప్రజల తీర్పే అంతిమం: వైఎస్సార్‌సీపి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

151 నుంచి 11 స్థానాలకు పడిపోయిన వైఎస్సార్‌సీపీ రాజకీయ బలాన్ని ప్రస్తావిస్తూ మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరతీశాయి. 151 స్థానాల ఘన విజయం తర్వాత 11 స్థానాలకు పరిమితం కావడం అహంకారానికి నిదర్శనమని లోకేశ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ వర్గాలు పలు ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి కూటమి లేకుండా ఒంటరిగా ఎన్నికల బరిలో నిలిచి 151 స్థానాల్లో విజయం సాధించిన విషయాన్ని ఆ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.151 సీట్లు వస్తే అహంకారమా?,,2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఒంటరిగానే పోటీ చేసింది. ఎలాంటి కూటమి భాగస్వామ్యం లేకుండా, పార్టీ సొంత బలంతో ప్రజలను ఆశ్రయించింది. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 151 అసెంబ్లీ స్థానాలు దక్కాయి. ఇది రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే భారీ విజయంగా నిలిచింది.అదే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూడా ఒంటరిగానే పోటీ చేసింది. అయితే ఆ పార్టీ 23 స్థానాలకే పరిమితమైంది. దీంతో 151 స్థానాలు సాధించడం అహంకారమైతే, ఒంటరిగా పోటీ చేసిన మరో పార్టీ 23 స్థానాలకు పరిమితం కావడాన్ని ఏ విధంగా నిర్వచించాలన్న ప్రశ్నను వైఎస్సార్‌సీపీ వర్గాలు సంధిస్తున్నాయి.ఎన్నికల్లో గెలుపు వచ్చినప్పుడు అది ప్రజల తీర్పు అయితే, ఓటమి వచ్చినప్పుడు కూడా అదే ప్రజల తీర్పుగా చూడాల్సి ఉంటుందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. రాజకీయంగా తమకు అనుకూలమైనప్పుడు ఒకలా, ప్రతికూలమైనప్పుడు మరోలా ప్రజా తీర్పును నిర్వచించడం సరికాదని అంటున్నాయి.జగన్ ఒంటరిగా.. కూటమి కలిసి,,2019, 2024 ఎన్నికల మధ్య రాజకీయ పరిస్థితుల్లో గణనీయమైన మార్పు ఉందని వైఎస్సార్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి. 2019లో జగన్ నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ఒంటరిగానే ఎన్నికలను ఎదుర్కొంది. 2024లో మాత్రం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఎన్నికల బరిలోకి దిగాయి.మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, ప్రచార సమన్వయం, పరస్పర మద్దతుతో ఎన్నికలను ఎదుర్కొన్నాయని ఆ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. కూటమి విజయాన్ని తక్కువ చేసి చూడాల్సిన అవసరం లేదని, అయితే మూడు పార్టీలు కలిసి సాధించిన విజయాన్ని ఒక పార్టీ ఒంటరిగా సాధించిన విజయంతో నేరుగా పోల్చడం సరైన విధానం కాదని పేర్కొంటున్నాయి.ఒంటరిగా పోటీ చేస్తే ఎవరి రాజకీయ బలం ఎంత? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలని వైఎస్సార్‌సీపీ వర్గాలు కోరుతున్నాయి.104 నుంచి 23కు పడిపోవడాన్ని ఏమనాలి?,,టీడీపీ రాజకీయ చరిత్రను ప్రస్తావిస్తూ వైఎస్సార్‌సీపీ మరో ప్రశ్నను లేవనెత్తుతోంది. దశాబ్దాల చరిత్ర ఉన్న టీడీపీ 2019లో ఒంటరిగా పోటీ చేసి 23 స్థానాలకు పరిమితమైందని గుర్తుచేస్తోంది.151 స్థానాలు సాధించిన పార్టీ ఐదేళ్ల తర్వాత 11 స్థానాలకు పడిపోవడాన్ని అహంకారానికి ఫలితంగా అభివర్ణిస్తే, గత ఎన్నికల్లో భారీగా స్థానాలు కోల్పోయిన ఇతర పార్టీల ఫలితాలను కూడా అదే ప్రమాణంతో చూడాల్సి ఉంటుందని అంటోంది.ఎన్నికల్లో ప్రజలు ఒకసారి ఒక పార్టీకి అధికారం ఇస్తారు. మరోసారి మరో పార్టీకి అవకాశం కల్పిస్తారు. అందుకే ఎన్నికల ఫలితాలను శాశ్వత రాజకీయ తీర్పుగా భావించడం సరికాదని వైఎస్సార్‌సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.కూటమి బలం.. వ్యక్తిగత పార్టీ బలం,,మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేయడం రాజకీయంగా ఒక బలమైన వ్యూహమేనని, దానిని ఎవరూ తప్పుపట్టడం లేదని వైఎస్సార్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కూటమి బలాన్ని ఒక పార్టీ సొంత బలంతో పోల్చినప్పుడు రాజకీయ వాస్తవాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నాయి.సీట్ల సర్దుబాటు నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల సమన్వయం వరకు మూడు పార్టీల బలం కూటమికి ఉపయోగపడిందని, అలాంటి పరిస్థితి 2019లో వైఎస్సార్‌సీపీకి లేదని గుర్తుచేస్తున్నాయి.అందువల్ల ఒంటరిగా పోటీ చేసి 151 స్థానాలు సాధించిన రాజకీయ బలాన్ని, మూడు పార్టీల కలయికతో వచ్చిన విజయంతో ఒకే గాటన కట్టడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నిస్తున్నాయి.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు విషయంలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ విమర్శలు చేస్తోంది. ఎన్నికల సమయంలో విస్తృతమైన హామీలు ఇచ్చి ప్రజల మద్దతు పొందిన తర్వాత, అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీల అమలుకు ఆర్థిక పరిమితులను ప్రస్తావించడం ఏమిటని ప్రశ్నిస్తోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చెబుతున్న మాటలకు మధ్య తేడా ఉందని వైఎస్సార్‌సీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొంటున్నాయి.రాజకీయాల్లో గెలుపోటములు సహజమే,,2019లో 151 స్థానాలు సాధించిన వైఎస్సార్‌సీపీ 2024లో 11 స్థానాలకు పరిమితం కావడం ప్రజా తీర్పులో వచ్చిన మార్పుగా చూడాలని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనిని అంగీకరించకుండా ఉండే ప్రశ్నే లేదని స్పష్టం చేస్తున్నాయి.అయితే ఓటమి వచ్చినంత మాత్రాన ఒక పార్టీ రాజకీయంగా పూర్తిగా కనుమరుగైందని భావించడం తొందరపాటు నిర్ణయమని అంటున్నాయి. ఎన్నికల ఫలితాలు మారుతుంటాయని, ప్రజల రాజకీయ అభిప్రాయాలు మారుతుంటాయని, పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సమీకరణాలు కూడా మారుతుంటాయని పేర్కొంటున్నాయి.ప్రజల మధ్యే ఉంటాం,,వైఎస్సార్‌సీపీ రాజకీయ ప్రయాణం అధికారంలో ఉన్న సమయంలోనే కాకుండా ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ ప్రజల సమస్యలపై పోరాటం చేయడమేనని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గెలుపు వచ్చినప్పుడు ప్రజల మధ్య ఉన్నట్లే, ఓటమి వచ్చిన తర్వాత కూడా ప్రజల మధ్యనే ఉంటామని స్పష్టం చేస్తున్నాయి.2019లో 151 స్థానాలు సాధించడం అప్పటి ప్రజా తీర్పు అయితే, 2024లో 11 స్థానాలు రావడం కూడా ప్రజల తీర్పేనని అంగీకరిస్తున్నామని అంటున్నాయి. అయితే రాజకీయాల్లో ఏ ఎన్నికా అంతిమం కాదని, రాబోయే రోజుల్లో ప్రజల అభిప్రాయాలు, రాజకీయ పరిస్థితులు మారే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాయి.అసలు ప్రశ్న ఇదే..,,151 నుంచి 11కు పడిపోయిన వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేయడం కంటే, 2019లో జగన్ ఒంటరిగా పోటీ చేసినప్పుడు 151 స్థానాలు ఎందుకు వచ్చాయి? 2024లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అనే అంశాలపై రాజకీయ చర్చ జరగాలని వైఎస్సార్‌సీపీ వర్గాలు అంటున్నాయి.గెలుపు వచ్చినప్పుడు ప్రజల తీర్పును గౌరవించడం, ఓటమి వచ్చినప్పుడు కూడా అదే ప్రజల తీర్పును అంగీకరించడం ప్రజాస్వామ్య లక్షణమని పేర్కొంటున్నాయి. 2019లో వచ్చిన భారీ విజయం అహంకారానికి ప్రతీక కాదని, తమపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ప్రతిఫలమని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.151 నుంచి 11కు ప్రయాణం ఒక ఎన్నికల ఫలితం మాత్రమేనని, రాజకీయ ప్రయాణానికి ముగింపు కాదని వైఎస్సార్‌సీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.7

# వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులతో జగన్ సమావేశం..

## ముందస్తుగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన నైరుతిరెడ్డి..


## పార్టీ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో చర్చ..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులతో చర్చించినట్లు సమాచారం. పార్టీ బలోపేతం, ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ముందస్తుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయతకు ప్రతీకగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడంతో సమావేశంలో ప్రత్యేకత నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో జగన్ ఆత్మీయంగా ముచ్చటించినట్లు సమాచారం.

# వివాహ వేడుకకు హాజరైన బూచేపల్లి, కేపీ నాగార్జునరెడ్డి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

ఒంగోలులోని ఎం.ఎస్. సుబ్బయ్య కార్యాలయ ప్రాంగణంలో జరిగిన డీఎస్పీ రాఘవేంద్ర కుమారుడి వివాహ స్వాగత వేడుకకు ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వివాహ వేడుకకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రముఖులను ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వివాహ వేడుకకు హాజరైన అన్నా రాంబాబు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

ఒంగోలు పట్టణంలోని ఎం.ఎస్. ఫంక్షన్ హాల్‌లో జరిగిన కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్రరావు, శ్రీలత దంపతుల కుమారుడు ప్రమోద్ చైతన్య వివాహ స్వాగత వేడుకకు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రమోద్ చైతన్య, యుక్తలను అన్నా రాంబాబు ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లకు బలమైన పునాది వేసిన బీపీ మండల్..

## మార్కాపురం బీసీ భవన్‌లో 108వ జయంతి వేడుకలు.. ఘనంగా నివాళులు..



**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,దేశంలోని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల ఫలాలు అందేలా కీలక పాత్ర పోషించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మండల్ కమిషన్ మాజీ చైర్మన్ బీపీ మండల్ యాదవ్ 108వ జయంతి వేడుకలను మంగళవారం మార్కాపురంలోని బీసీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, పలువురు ప్రముఖులు పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, బీపీ మండల్ దేశంలోని వెనుకబడిన తరగతుల హక్కుల కోసం చేసిన పోరాటం చారిత్రాత్మకమని అన్నారు. 1918 ఆగస్టు 25న జన్మించిన బీపీ మండల్ 1982 ఏప్రిల్ 13న మరణించారని తెలిపారు. ఉత్తర బీహార్‌లోని మదేపురాకు చెందిన ధనిక యాదవ కుటుంబంలో జన్మించిన ఆయన, చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను గమనించి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. బీపీ మండల్ రాజకీయ ప్రస్థానం 1941లో ప్రారంభమైందని లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలిపారు. 23 ఏళ్ల వయసులో బీహార్‌లోని భాగల్పూర్ జిల్లా పరిషత్ సభ్యుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారని చెప్పారు. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మదేపురా శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారని వివరించారు. సామాజిక న్యాయం కోసం బీపీ మండల్ చేసిన పోరాటం ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. బీహార్‌లోని పామా గ్రామంలో అగ్రవర్ణ భూస్వాముల దాడికి గురైన వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని, బాధితులకు పరిహారం అందించాలని అసెంబ్లీలో గట్టిగా డిమాండ్ చేశారని తెలిపారు. ఈ అంశంపై అధికార పక్షం నుంచి ఒత్తిళ్లు ఎదురైనా ఆయన వెనక్కి తగ్గలేదని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన ధైర్యాన్ని రామ్‌మనోహర్ లోహియా గుర్తించి, సంయుక్త సోషలిస్టు పార్టీకి అధ్యక్షుడిగా నియమించారని తెలిపారు. అనంతరం బీపీ మండల్ సోషలిస్టు పార్టీ తరఫున రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. బీహార్ ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ బాధ్యతలు నిర్వహించారని, 1968 ఫిబ్రవరి 1న బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని వివరించారు. దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన రెండో వెనుకబడిన తరగతుల కమిషన్‌కు బీపీ మండల్ చైర్మన్‌గా వ్యవహరించారని తెలిపారు. ఈ కమిషన్ నివేదిక దేశ రాజకీయాల్లో, సామాజిక న్యాయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. మండల్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా దేశంలోని ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. వీపీ సింగ్ ప్రభుత్వ హయాంలో 1990లో మండల్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా బీసీ రిజర్వేషన్ల అమలు ప్రారంభమైందని పేర్కొన్నారు. బీపీ మండల్ కృషి కారణంగానే దేశంలోని కోట్లాది బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు లభించాయని అన్నారు. బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన బీపీ మండల్‌ను బీసీల పితామహుడిగా దేశవ్యాప్తంగా గౌరవిస్తారని లక్ష్మీప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బీసీల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇల్లూరి రంగస్వామి గౌడ్, న్యాయవాదులు పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, బాలరాజు యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుండం చర్ల గంగుల, ఎల్లయ్య యాదవ్, రాంబాబు ముదిరాజ్, బాలేశ్వర్ ముదిరాజ్, నాగం రామకృష్ణ, వెంకటేష్, నాగేంద్ర, జె.లక్ష్మయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అభివృద్ధికి బాటలు వేసిన కేపీ కొండారెడ్డి..రాజకీయాల్లో చెరగని ముద్ర..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 25, (ప్రజా ప్రేరణ) :**



మార్కాపురం నియోజకవర్గంలో అభివృద్ధి అనే మాటకు పెద్దగా ప్రాధాన్యం లేని రోజుల్లోనే ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కేపీ కొండారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. మార్కాపురం ఎమ్మెల్యేగా పలుమార్లు పనిచేసిన ఆయన, నియోజకవర్గ అభివృద్ధికి తనదైన ముద్ర వేశారు. ప్రజల అవసరాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనులకు నిధులు సాధించడం, వెనుకబడిన ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయడం ద్వారా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు. మార్కాపురం ప్రాంతం అభివృద్ధికి నోచుకోని పరిస్థితుల్లో కేపీ కొండారెడ్డి రాజకీయ ప్రస్థానం సాగింది. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, సాగునీటి అవసరాలు, రహదారులు, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా పనిచేశారు. మార్కాపురం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేశారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు సాగారు. దీంతో మార్కాపురం నియోజకవర్గంలో అభివృద్ధికి బలమైన పునాదులు ఏర్పడ్డాయనే అభిప్రాయం ప్రజల్లో బలపడింది. ప్రజల సమస్యలే ప్రాధాన్యం మన్న కేపీ కొండారెడ్డి,,పదవిని అధికారానికి ప్రతీకగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించిన నాయకుడిగా కేపీ కొండారెడ్డికి పేరుంది. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఆయనను సులభంగా కలిసేవారని, సమస్య పరిష్కారం కోసం అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేవారని ఆయనను సన్నిహితంగా పరిశీలించిన వారు చెబుతుంటారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి వెళ్లి పరిస్థితిని తెలుసుకోవడం, సంబంధిత అధికారులతో మాట్లాడడం, అవసరమైతే ప్రభుత్వ స్థాయిలో విషయాన్ని ప్రస్తావించడం ఆయన రాజకీయ శైలిలో భాగంగా ఉండేది. ప్రజలతో మమేకమై ఉండటమే తన రాజకీయ బలంగా భావించారు. రాజకీయాల్లో అపర దురంధరుడు గా ప్రత్యేకమైన ముద్ర,, కేపీ కొండారెడ్డి కేవలం అభివృద్ధి పనులకే పరిమితమైన నాయకుడు కాదు. రాజకీయ పరిణామాలను అంచనా వేయడంలో, ప్రత్యర్థుల బలాబలాలను తూకం వేయడంలో, పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రూపొందించడంలో ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎదురుగా ఉన్న రాజకీయ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అడుగులు వేయడం, ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టడం, తన వర్గాన్ని సమన్వయం చేసుకోవడం వంటి అంశాల్లో ఆయన అనుభవం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా ఉండేది. అందుకే ఆయనను రాజకీయాల్లో అపర దురంధరుడిగా అభివర్ణించే వారు ఉన్నారు. రాజకీయాల్లో గెలుపోటములను ప్రభావితం చేసే అంశాలను నిశితంగా పరిశీలించే వ్యక్తిగా కేపీ కొండారెడ్డికి పేరు వచ్చింది. నియోజకవర్గంలోని గ్రామాల వారీగా రాజకీయ పరిస్థితులను అంచనా వేయడం, ప్రజల మనోగతాన్ని తెలుసుకోవడం, ప్రత్యర్థి బలాన్ని అంచనా వేయడం ఆయన రాజకీయ శైలిలో కనిపించే ముఖ్యమైన అంశాలు. ఎన్నికల సమయంలోనే కాకుండా సాధారణ రాజకీయ పరిస్థితుల్లోనూ ప్రజలతో సంబంధాలను కొనసాగించడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా రాజకీయ పరిశీలకులు పేర్కొంటారు. క్షేత్రస్థాయిలో బలమైన సంబంధాలను కొనసాగించడం వల్లే ఆయనకు నియోజకవర్గ రాజకీయాలపై లోతైన అవగాహన ఏర్పడిందనే అభిప్రాయం ఉంది. నిస్వార్థ సేవకు ప్రతీకగా మారిన కేపీ కొండారెడ్డి,, పదవులు, అధికారాల కంటే ప్రజలతో ఉన్న అనుబంధానికే ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా కేపీ కొండారెడ్డి గుర్తింపు పొందారు. ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. ప్రజా సమస్యలపై స్పందించడం, అవసరమైన సందర్భాల్లో ప్రజల పక్షాన నిలబడటం ఆయనకు అలవాటుగా మారింది. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషించడం ద్వారా నిస్వార్థ సేవకుడిగా తనదైన ముద్ర వేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారనే పేరు సంపాదించుకున్నారు. కేపీ కొండారెడ్డి రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకంలాంటిదని ఆయనను అభిమానించే వారు చెబుతుంటారు. ప్రజా జీవితంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన పోరాటాలు, ఎదుర్కొన్న రాజకీయ సవాళ్లు అన్నీ బహిరంగంగానే సాగాయి. తన రాజకీయ జీవితాన్ని ప్రజల మధ్యే కొనసాగించడం ఆయన ప్రత్యేకత. మార్కాపురం నియోజకవర్గ రాజకీయ చరిత్రలో కేపీ కొండారెడ్డి పేరు ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయింది. అభివృద్ధి పనులకు బాటలు వేయడం నుంచి ప్రజా సమస్యలపై పోరాడటం వరకు ఆయన సాగించిన ప్రస్థానం నియోజకవర్గ రాజకీయాలపై చెరగని ముద్ర వేసింది. తరాలు మారినా గుర్తుండే పేరు కేపీ,,కాలం మారింది. రాజకీయ సమీకరణాలు మారాయి. నాయకులు మారారు. కానీ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానంలో కేపీ కొండారెడ్డి పాత్రను గుర్తు చేసుకునే వారు ఇప్పటికీ ఉన్నారు, ఉంటారు. అభివృద్ధి పట్ల ఆయన చూపిన పట్టుదల, ప్రజలతో కొనసాగించిన అనుబంధం, రాజకీయ పరిణామాలను అంచనా వేసిన తీరు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. మార్కాపురం అభివృద్ధి చరిత్రను ప్రస్తావించినప్పుడు తొలి తరాల నాయకుల కృషితో పాటు కేపీ కొండారెడ్డి సేవలను కూడా గుర్తు చేసుకోవాల్సిందేననే అభిప్రాయం రాజకీయ, సామాజిక వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రజల మధ్య నిలబడి, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన నాయకుడిగా కేపీ కొండారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు.

PRAJA PRERANA ,APTEL/26/A3850,Registration Number TELUGU DAILYKUNDURU SRINIVASA REDDY Publisher 9000449821 D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRA PRADESH - 523316.D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, MARKAPUR,Place of Publication PRAKASAM, ANDHRA PRADESH - 523316.MADDINENI NAGESWARA RAOP rinter BUILDING NO. 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. Address : SUNDAY PRINTING PRESS Printing Press (Name & Address) DOOR NO 1-94, KONETI BAZAR, PRAKASAM, ANDHRA PRADESH - 523316. KUNDURU SRINIVASA REDDY Owner D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRAPRDESH